జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 14-3-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 274 పేజీలు: 4 వెల: రూ.7

## అడవిని కొల్లగొడుతున్న..
# కలప మాఫియా



* రణస్థలం అటవీ పరిధిలో జోరుగా తరలింపు
* ఖరీదైన కలపతో అక్రమార్కుల జేబుల్లోకి కోట్లు
* కొరవడిన అధికారుల నిఘా
* పొందూరు రైల్వే వంతెన కింద, రణస్థలం జాతీయ రహదారికి అటు ఇటు భారీ నిల్వలు
* స్మగ్లర్లతో టింబర్ డిపో వ్యాపారుల ములాఖాత్
* పొరుగు రాష్ట్రాలకు అక్రమంగా కలప తరలింపు
* శామిల్లులు, డిపోలపై తనిఖీ అంతంత మాత్రమే
* కొందరు అటవీ అధికారుల అండదండలతోనే అన్న విమర్శలు
* పలు రకాల కర్రలతో డిపోలు కళకళ
* డిపోల నుంచి కొందరికి ఆమ్యామ్యాలు
* జిల్లాలో అంతరించిపోతున్న అరుదైన చెట్లు

శ్రీకాకుళం, మార్చి 13 (వార్త): శ్రీకాకుళం జిల్లాలో కలప అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. జిల్లా వ్యాప్తంగా అక్రమ కలప నిల్వలు భారీగా ఉన్నాయని నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఇళ్ల నిర్మాణాలు, ఇంటీరియర్ డెకరేషన్లలో కలప వాడకం పెరగడంతో డిమాండ్ ఎక్కువైంది. అవకాశంగా తీసుకుని స్మగ్లర్లతో వ్యాపారులు కుమ్మక్కై అక్రమ దిగుమతి, నిల్వలకు పాల్పడుతున్నారు. జిల్లా సరిహద్దులు ఉండటంతో పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమంగా కలప దిగుమతి అవుతోంది. ముఖ్యంగా పొందూరు రైల్వే వంతెన కింద, రణస్థలం జాతీయ రహదారికి అటు ఇటు భారీ నిల్వలు ఉన్నాయని సమాచారం. అటవీ సమీప గ్రామాల్లోనూ లెక్కలేనన్ని కలప నిల్వలు ఉన్నట్లు సమాచారం. ఇది ముఖ్యంగా శ్రీకాకుళం డివిజన్లోని పొందూరు, రణస్థలం ప్రాంతాలలో విచ్చలవిడిగా జరుగుతోంది. శామిల్లులు, టింబర్ డిపోలు, వడ్రంగి ఖార్కానాల్లో అనుమతి పత్రాలు లేని కలప భారీగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కొత్తూరు, పొందూరు, రణస్థలం అటవీ డివిజన్లలోని పదుల సంఖ్యలో ఉన్న శామిల్లులు, డిపోలపై తనిఖీలు లేవు. ఒకే సామాజిక వర్గానికి చెందిన నలుగురు అధికారులు కుమ్మక్కై ఈ వ్యవహారాన్ని చాపకింద నీరులా విస్తరిస్తున్నారు. కలప స్మగ్లర్లతో వ్యాపారులు కుమ్మక్కై అక్రమ దందాను సాగిస్తున్నారు. రాత్రి వేళల్లో అడవుల్లో చెట్లను నరికి సరిహద్దు గ్రామాలకు తరలించి దాచి ఉంచుతున్నారు. తరువాత రహస్యంగా కలప వ్యాపారులకు చేరవేస్తున్నారు. ఈ నిల్వల వెనుక వైఎస్సార్సీపీ నేతల హస్తం ఉందని ఆరోపణలు వస్తున్నాయి. తీవ్రమైన ఒత్తిడి కారణంగా రణస్థలం, పొందూరుల వైపు అధికారులు కన్నెత్తి చూడడం లేదు. అటవీ శాఖ అనుమతి పత్రాలు లేకుండానే టేకు కలప దుంగలు నిల్వ చేస్తున్నారు. అటవీ శాఖ మార్కు వేసిన కలప కంటే మార్కు లేని కలపనే ఎక్కువగా నిల్వ చేస్తున్నారు. అటవీ, పోలీసు శాఖల అధికారులు తనిఖీలు చేస్తే భారీగా అక్రమ కలప నిల్వలు బయటపడే అవకాశం ఉంది. గురువారం వార్తల్లో కథనం రావడంతో రాత్రికి రాత్రే అక్రమార్కులు టేకు కలపను తరలించారు. అధికారుల నిఘా లేకపోవడంతో యథేచ్ఛగా దందా సాగుతోంది.






### ఫిర్యాదు చేసినా...

పొందూరు అటవీ సెక్షన్ చెందిన ఒక అధికారి, అతని కింద స్థాయి అధికారి రాత్రి వేళల్లో చిలకపాలెం జంక్షన్ వద్ద గస్తీ నిర్వహిస్తూ వాహనాలన్నింటినీ ఆపి, భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చుట్టుపక్కల రైతులు వ్యాపారం చేసుకుంటున్న నీలగిరి కర్ర దగ్గర నుండి కూడా వీళ్ళు దందాలు వసూలు చేస్తున్నారు. వీళ్ళ గురించి గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా, ఒకే వర్గానికి చెందిన వారని వారిని విడిచిపెట్టారని సమాచారం. ఇదిలా ఉంటే స్మగ్లర్లు నేరుగా అధికారుల సెల్ ఫోన్ నెంబర్లకే ఫోన్ పే ద్వారా అమ్యామ్యాలు సమర్పిస్తున్నట్లు తెలుస్తోంది. రాయలసీమకు చెందిన ఎర్రచందనం స్మగ్లర్లు కూడా జిల్లాలో సంచరిస్తున్నట్లు సమాచారం. దీనిపై మరుసటి సంచికలో కలుద్దాం.

### చర్యలు తీసుకుంటాం

కలపను అక్రమంగా రవాణా చేయడం నిల్వ చేయడం నేరం. ఎంతటి వారినైనా ఈ విషయంలో ఉపేక్షించం. తరచూ తమ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎక్కడైనా అక్రమ నిలువలు ఉంటే సమాచారం ఇవ్వాలి. కచ్చితంగా వెంటనే తమ సిబ్బంది వెళ్లి దాడులు నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకొని జరిమానా విదిస్తాము. అటవీ సంపదను కాపాడటం అందరి బాధ్యత. ఈ విషయంలో ఎలాంటి ఒత్తిళ్లకు తావులేదు.

– నిహారిక, ఫారెస్ట్ రేంజ్ అధికారి, శ్రీకాకుళం

## ప్రశాంతంగా హెూలీ పండుగ జరుపుకోవాలి : ఎస్పీ



**శ్రీకాకుళం, మార్చి 13(వార్త):** జిల్లా ప్రజలు రంగులు హెూలీ పండుగ ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల సందర్భంగా అసభ్యకరంగా ప్రవర్తించరాదని, ఆకతాయి చర్యలకు పాల్పడరాదని పేర్కొన్నారు. పర్యావరణ హితమైన రంగులు మాత్రమే వాడాలని సూచించారు.

మత సామరస్యాన్ని పాటిస్తూ సోదరభావంతో పండుగ జరుపుకోవాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలు ప్రవర్తనపై జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# చట్టాలపై అవగాహన ఉండాలి




**శ్రీకాకుళం, మార్చి 13(వార్త):** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. శ్రీకాకుళంలోని న్యాయ సేవా సదన్‌లో గురువారం జరిగిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోక్సో, వెట్టి చాకిరి నిర్మూలన, మానవ అక్రమ రవాణా నిషేధ చట్టంపై అవగాహన కల్పించారు. ఆయా చట్టాలపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సదస్సుకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, డిప్యూటీ లేబర్ కమిషనర్ కె.అజయ్‌కార్తికేయ, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ విశ్వమోహన్ రెడ్డి, బాలాల సంక్షేమ అధికారిణి శ్రీలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి కేవీ రమణ, కార్యదర్శి చైతన్య, నేచర్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రియాంక, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, ప్యానెల్ లాయర్లు, పారా లీగల్ వలంటీర్లు, న్యాయ సహాయ డిఫెన్స్ కౌన్సిల్, నేచర్, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు కె.బంగార్రాజు, జి.ఎస్.వి.కృష్ణ, శేఖర్ పాల్గొన్నారు.

# పంటలకు బీమా చాలా అవసరం




**శ్రీకాకుళం, మార్చి 13(వార్త):** నాబార్డు ఆధ్వర్యంలో అమదాలవలసలోని కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం వ్యవసాయ అనుబంధ రంగాల్లో వాతావరణ మార్పులపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ సంచాలకులు డా. త్రినాథ స్వామి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ మార్పుల ప్రభావం దృష్ట్యా పంటలకు బీమా చాలా అవసరమని, ఇది రైతులకు భద్రత కల్పిస్తుందన్నారు. భూసార పరీక్షలు చేయ్యించుకుని పంటకు సరిపడా ఎరువులు మాత్రమే వాడాలని సూచించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. పి. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రైతులు వాతావరణ పరిస్తితులకు అనుగుణంగా పంటలు సాగు చేయాలన్నారు. నాబార్డు డీడీఎమ్ రమేష్ కృష్ణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన జీవామృత ప్రకృతి వ్యవసాయం, ట్రైబల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు, వాతావరణ మార్పుల నిధి, వాటర్‌షెడ్ ప్రాజెక్టులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఏర్పాటును వివరించారు. రైతులు వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు సంఘటితం కావాలన్నారు. పాఠశాలల్లో మట్టి పరీక్షా యంత్రాలను ఏర్పాటు చేసి, విద్యార్థులకు వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డా. చిట్టిబాబు మాట్లాడుతూ, జ్యూట్/మేస్టా పంటల సాగును ప్రోత్సహించడం వాతావరణ మార్పులను తగ్గించడంలో సహాయపడుతుందని తెలిపారు. ఎఆర్ఎస్ శాస్త్రవేత్త డా. ఉదయ్ బాబు పప్పుదినుసుల ఉత్పత్తిని పెంచి వాటి వ్యర్థాలను ఆకుపచ్చ ఎరువుగా వాడాలని సూచించారు. డా. కిరణ్, ఉద్యాన శాస్త్రవేత్త ఎన్ఐసిఆర్ఏ ప్రాజెక్టు గురుంచి వివరించారు. డా. ఎస్. అనూష, ప్లాంట్ పాథాలజీ శాస్త్రవేత్త మారుతున్న వాతావరణ పరిస్తితులను దృష్టిలో ఉంచికొని పంటలలో సస్య రక్షణ ఎలా చెయ్యాలో వివరించారు. అనంతరం కేవికేలో అమలు చేస్తున్న వివిధ ప్రాజెక్టు లను సందర్శించారు.

కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయసంచాలకులు భవానిశంకర్, డా.ఉదయ్ బాబు, డా.జి.ఎస్. రాయ్, డా. సునీత, హెూం సైన్స్ శాస్త్రవేత్తలు, ఎన్‌జిఓ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి



**శ్రీకాకుళం, మార్చి 13(వార్త):** నవోదయ 2.0లో గురువారం మెళియాపుట్టి మండలంలోని సవర జెర్రిబద్ర, అప్పోజిపేట, పాత్రునిలోవ గ్రామాల యందు అవగాహన సదస్సులను నిర్వహించారు. గ్రామాలను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ మేరకు ప్రజలు, ప్రజాప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో గ్రామ ప్రతినిధులు, గ్రామ కమిటీ సిబ్బంది, ఎక్సైజ్ సీఐలు, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## ఘనంగా మొల్ల జయంతి వేడుకలు



**శ్రీకాకుళం, మార్చి 13(వార్త):** తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను కలెక్టరేట్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనురాధ, డీఎస్ఓ, సంఘ నాయకులు, పెద్దలు ఘన నివాళులర్పించారు. విలువలతో కూడిన కవిత్వాన్ని సమాజానికి అందించడంలో కవయిత్రి మొల్ల ప్రత్యేకతని కొనియాడారు. రామాయణాన్ని వివిధ భాషల్లో ఎందరో రచించారని, వాల్మీకి మహర్షి రచించిన రామాయణాన్ని మొల్లమాంబ తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలో రచించడం గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో వీర స్వామి, ఎర్రన్న, స్వామి, మల్లేసు, సూర్యనారాయణ, గణపతి, సత్యం పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే రవికి ధన్యవాదాలు



**శ్రీకాకుళం, మార్చి 13(వార్త):** రామకృష్ణ మాస్టర్ గుండె మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతమైందని జనసేన నేత పేడాడ రామ్మోహనరావు తెలిపారు. దరఖాస్తు చేసిన రెండు రోజుల్లో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.15 లక్షలు మంజూరు చేయించిన శాసనసభ్యులు కూన రవికుమార్, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. గుండె దానం చేసిన వ్యక్తి పవిత్ర ఆత్మకి శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

## అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు

**మందస, మార్చి 13(వార్త):** అడవిలో అగ్నిప్రమాదాలు తీసుకోవాల్సిన చర్యలను ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎ.మురళీకృష్ణనాయిడు, డిప్యూటీ రేంజ్ అధికారి ఐ.రాము వివరించారు. మందస మండలంలోని హంసరాళి పంచాయతీలోని పెట్టువ గ్రామం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్నాయని, ఈ తరుణంలో అడవులలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఎలా నివారించుకోవాలో తెలిపారు. అదే విధంగా ఎండలు ఎక్కువగా ఉండడం వలన దారి తప్పి జనవాసలలోకి వచ్చిన వన్యప్రాణులు వస్తే కుక్కలు బారి నుండి పడకుండా తీసుకోవాలసిన చర్యలను కూడా చెప్పారు. అగ్ని ప్రమాదాలు జరిగినపుడు ప్రజలు కూడా సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఫ్‌బీఓలు లక్ష్మణమూర్తి, వేంకటేశ్వరరావు, దుర్గాదేవి, సురేష్, గిరిజనులు పాల్గొన్నారు.




# ఎచ్చెర్లకు తరలిన పలాస మోటార్ వెహికల్ ఆఫీస్

**-ఇబ్బందుల్లో వాహన యజమానులు**

**-కాశీబుగ్గలో నిరసన తెలిపిన ఆటోడ్రైవర్లు**



**పలాస, మార్చి 13 (వార్త):** దశాబ్దాలుగా పలాసలో ఉన్న మోటార్ వెహికల్ కార్యాలయం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇక్కడ వాహనదారులకు సేవలు అందిస్తున్న మోటార్ వెహికల్ ఆఫీస్ ఇటీవల శ్రీకాకుళం దగ్గరలోని ఎచ్చర్ల కు తరలించారు. వజ్రపు కొత్తూరు పలాస,మందస మండలాలకు చెందిన వాహనాలకు సంబంధించి అన్ని రకాల సేవలు కాశీబుగ్గలోని మోటార్ వెహికల్ కార్యాలయానికి వచ్చి పొందేవారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు మేరకు ఇచ్ఛాపురం, పలాస లో ఉన్న మోటార్ వెహికల్ కార్యాలయాలను శ్రీకాకుళం దగ్గరలో ఉన్న ఎచ్చర్ల వద్దకు మార్చారు. దీనివల్ల వాహన యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు సంబంధించి ఫిట్నెస్ కోసం, బ్రేక్ కోసం ఇలా బండికి కావలసిన అన్ని రకాల కాగితాలకు తగిన అనుమతులు కావాలంటే వాహనాలు తీసుకొని ఎచ్చర్లకు వెళ్లాల్సిందేనని ఆర్టీవో కార్యాలయం వెల్లడించింది. దీనివల్ల మూడు మండలాల్లో ఉన్న వందలాది ఆటోల తో పాటు స్కూల్ బస్సులు,ట్రాక్టర్లు, మినీ వాహనాలు నడుపుతున్న వారంతా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య ను ఇచ్ఛాపురము ఎమ్మెల్యే బెందాలము అశోక్ అసెంబ్లీ ప్రస్తావన చేసారు. వాహన యజుమానులు వారి వారి వాహనాల ఫిట్నెస్ తో పాటు బ్రేక్ ఇలా బండికి అవసరమైన అనుమతులు కావాలంటే ఆన్ లైన్లో స్లాట్ బుక్ చేసుకో వాలి. ఎప్పుడు స్లాట్ అనుమతి వస్తోంది తెలియని పరిస్థితులు వల్ల తమకు ఇబ్బందిగా ఉందని వాహన యాజుమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకోవాలని ఇక్కడ వాహన దారులు కోరుతున్నారు. పలాస కేంద్రంగా ఆర్టీవో సేవలు అందించాలి ఉద్దాన ఆటో యూనియన్ డిమాండ్. పలాస కేంద్రంగా ఆర్టీవో సేవలు అందించాలని ఉద్దానం ఆటో యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు కాశీబుగ్గలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీవో యంత్రాంగ అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు. పలాస ప్రాంతంగా ఆర్టిఓ సేవలు అనేక రకాలుగా అందించారని మరి ప్రస్తుతం శ్రీకాకుళం దగ్గరఎచ్చర్ల వెళ్లి ఆటోలకు ఫిట్నెస్ చేయడం అంటేనే చాలా కష్టతరమని ఆవేదన వ్యక్తం చేసారు. దాదాపు రెండు వైపులా 250 కిలోమీటర్లువెళ్లి ఆటోలు యొక్క ఫిట్నెస్ చేయించుకోవడం చాలా కష్టతరం కాబట్టి ఎలాగైనా గతంలో వలె పలాస వేదికగా మాకు ఆటోలకు ఫిట్నెస్ చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆటో యూనియన్ నాయకులు పోతన పల్లి మల్లేశ్వర రావు, బుడత ధనరాజు తదితరులు పాల్గొన్నారు.



## మగ్గూరులో పీ-4 సర్వే

**వంగర, మార్చి 13(వార్త):** మెట్ట మగ్గూరు గ్రామంలో గురువారం వెటర్నరీ అసిస్టెంట్ శివ పి ఫోర్ సర్వే నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ నిబంధనలు ప్రకారం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పి ఫోర్ సర్వే చేపట్టారు. లబ్ధిదారుల యొక్క వివరాలను సేకరిస్తూ వివరాలు అడిగి సర్వే నిర్వహిస్తున్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## పోర్ట్ నిర్వాసితులకు పట్టాల పంపిణీ

**సంతబొమ్మాళి, మార్చి 13(వార్త):** మూలపేట గ్రీన్ ఫీల్డ్ ఫోర్ట్ నిర్వాసితులకు పాట్లు లను టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి లాటరీ ద్వారా గురువారం కేటాయించారు. మూలపేట, విష్ణు చక్రం గ్రామాలకు గాను నౌపడలో 58 ఎకరాల్లో 596 కుటుంబాలకు పాట్లను కేటాయించారు. విష్ణుచక్రం గ్రామస్తులకు 80 మందికి పునరావాస కాలనీలో పాట్లను కేటాయించారు. మరో రెండు నెలల్లో గ్రామాలను తరలించాల్సి వస్తుందని, అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ అప్పలరాజు, విష్ణుచక్రం గ్రామస్తులు పాల్గొన్నారు.





## గంజాయితో పశ్చిమబెంగాల్ వాసి అరెస్టు

**మందస, మార్చి 13(వార్త):** మందస మండలంలోని కొత్తకమలాపురం సమీపంలోని మందస రైల్వే స్టేషన్ లో 4కేజీల 132గ్రాముల గంజాయితో పశ్చిమ బెంగాల్ కు చెందిన ఓ వ్యక్తిని మందస ఎస్ఐ కె.కృష్ణ ప్రసాద్ అరెస్ట్ చేసినట్టు కాశీబుగ్గ డీఎస్పీ వి.వెంకట అప్పారావు చెప్పారు. పశ్చిమ బెంగాల్ కు చెందిన రాహుల్ మండల్ తమిళనాడు రాష్ట్రంలోని ఈరోడ్‌లో టైలరింగ్ పనులను చేస్తున్నాడు. అక్కడ రంజిత్ అనే గంజాయి వ్యాపారితో పరిచయం ఏర్పడింది. ఆయన సూచన మేరకు ఒడిషా రాష్ట్రం పారాదీప్ వెళ్లి, బానోజీ అనే వ్యక్తి నుంచి గంజాయిని తీసుకుని బరంపురం నుంచి మందస రైల్వే స్టేషన్ వద్ద బస్సు దిగు తుండగా పట్టుకున్నట్టు ఆయన తెలిపారు. ఆయనపై కేసు నమోదు చేసి, సోంపేట కోర్టులో హాజరు పరుస్తున్నట్టు ఆయన తెలిపారు. శ్రీకాకుళం ఎస్పీ కె.మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగంగా మత్తు పదార్థాల రవాణాపై ముమ్మరంగా తనిఖీలను నిర్వహిస్తున్నట్టు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో కాశీబుగ్గ రూరల్ సీఐ ఎం.తిరుపతిరావు, మందస ఎస్ఐ కె.కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులు స్వీకరణ, పరిష్కార కార్యక్రమం రద్దు

**శ్రీకాకుళం, మార్చి 13(వార్త):** కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార కార్యక్రమం హెూలీ సందర్భంగా ఈ వారం నిర్వహించడం లేదని ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కాశీబుగ్గ పరిసర ప్రాంత ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## ఉద్దానం ప్రాజెక్టు నుంచి తాగునీటిని ఇప్పించండి



**పలాస, మార్చి 13(వార్త):** ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశానుసారం ఈ వేసవిలో ఉద్దానం ప్రాజెక్ట్ నుంచి మంచినీటిని అందించే ప్రణాళికలపై గురువారం క్షేత్ర స్థాయిలో మరోసారి పర్యటించి తదనంతరం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావుతో చర్చించేందుకు గాను పబ్లిక్ హెల్త్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రాయల్ బాబు , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుగుణాకర్‌రావు పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయమునకు విచ్చేసి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలాస శాసన సభ్యురాలు ఆదేశాను సారము రానున్న వేసవిలో పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల ప్రజలకు ఉద్దానం ప్రాజెక్టు ద్వారా తాగునీరు అందించే దిశగా ప్రణాళికలు రూపొందించి, స్థానికంగా పర్యవేక్షణ జరిపి, వచ్చే వేసవి కాలానికి, పలాస-కాశీబుగ్గ పురపాలక ప్రజలకు తాగునీరు అందించాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు కోరారు. ఈ సమావేశంలో పలాస మున్సిపల్ డిఈ కనకరాజు, అసిస్టెంట్ ఇంజనీర్లు కిరణ్ కుమార్, మహేష్, అలేఖ్య, మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాజాగ్ని వేడుకలు

**పలాస, మార్చి 13(వార్త):** మానవుని జీవితములో ప్రధాన అంశాలైన కామ, క్రోధ, మాడ, మత్సర్యాలను అదుపులో ఉంచి ఉన్నతమైన జీవన విధానము గడపడమే రాజాగ్ని వేడుకల ప్రధాన అంశామని, వీటిని నియంత్రణలో పెట్టి మానవ జీవితాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని ఒడియమ్మ బ్రాహ్మణ పెద్దలు అన్నారు. కాశీబుగ్గ లో గల పెద్ద బ్రాహ్మణ వేరేది, చిన్న బ్రాహ్మణ వేరేది, పూజారి వీధిలో గల ఒడియ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో డోలో పౌర్ణమి వేడుకల సందర్భంగా రాజాగాని వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒడియ బ్రాహ్మణులూ అంత సామూహికంగా ఊరేగింపు నిర్వహించి బంకేశ్వరి, నీలమ్మ, మహాప్రస్తాన ప్రాంతములో పూజలు చేసి రాజాగ్ని వేడుకలు నిర్వహించారు. మేళ తాళాలతో ఊరేగించి ప్రత్యేక పూజలు చేసారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఒడియ బ్రాహ్మణులు పాల్గొన్నారు. అనంతరము బంకేశ్వరి మాత నిజ స్థానమైన డుంబుల గ్రామానికి బయలుదేరారు.



# హాల్ టికెట్ల పేరుతో విద్యార్థులను వేధిస్తే చర్యలు

**-ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం**

**శ్రీకాకుళం, మార్చి 13(వార్త):** ఈ నెల 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల హాల్ టికెట్ల జారీలో ఫీజులు పెండింగ్ లో ఉన్నాయన్న నెపంతో జిల్లాలో పలు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు హాల్ టికెట్లలో స్కూల్ ప్రిన్సిపాల్ సంతకాలు, స్టాంపులు ఉండాల్సిందేనన్న నిబంధనలు పెట్టి విద్యార్థులను మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు ఫిర్యాదులు అందడంపై సీరియస్ గా తీసుకుంటున్నట్టు కమిషన్ సభ్యులు గొండు సీతారాం అన్నారు, గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటన విడుదల చేశారు. స్కూల్ యాజమాన్యాలు ఫీజులుపై ఈ సమయంలో ఒత్తిడిని పెంచడం సమంజసం కాదని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పలు సూచనలు జరీచేసిందని గుర్తు చేశారు, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆన్లైన్ లో హాల్ టికెట్ల జారీ ప్రక్రియ మొదలు పెట్టిందని గుర్తు చెప్పారు. ఈ హాల్ టికెట్లతో నేరుగా జిల్లాలోని విద్యార్థులు నిరభ్యంతరంగా పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు రాయవచ్చన్నారు. ఈ విషయంలో వారి తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలని సూచించారు,అలాగే ప్రభుత్వం ఆన్లైన్ హల్ టికెట్ల జారీపై తమ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో అన్ని జిల్లాల విద్యాశాఖాధికారులు వివిధ రూపాల్లో అవగాహనా కార్యక్రమాలు, ప్రచార, ప్రసార సాధనాలు ద్వారా విస్తృత పరచాలని ఆదేశాలు జారీచేసినట్టు తెలిపారు,ఇంకా ఈ హాల్ టికెట్ల జారీ పేరుతో యాజమాన్యాలు గందరగోళ పరిస్థితులు సృష్టిస్తే తమ కమిషన్ చట్ట ప్రకార చర్యలతో పాటు ఆయా యాజమాన్యాలపై క్రిమినల్ చర్యలకు రాష్ట్ర ప్రభుత్వానికి,ఆయా జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులకు వివిధ సిఫారసులు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సీతారాం చెప్పారు. సమస్యలుంటే apscpcr2018@gmail.com ఫిర్యాదులు చేయవచ్చని సీతారాం చెప్పారు.





# మెరిసిన పల్లె కిరణం సందీప్

## ఎస్ఎస్సీ సీజీఎల్‌లో ఆలిండియా 46వ ర్యాంక్

**మందస, మార్చి 13(వార్త):** ఓ పల్లె కిరణం మెరిసింది. కన్న తల్లితండ్రులను మురిసేలా చేసింది. ఎంతో కష్టపడి, చదివి ఎస్ఎస్సీ సీజీఎల్‌లో ఆలిండియా 46వ ర్యాంక్ సాధించి, కన్న వారినే కాకుండా ఆ పల్లెకు వెలుగు తెచ్చింది. ఆ కిరణమే బాడ సందీప్. ఇండియాలో అత్యంత పోటీ పరీక్ష అయిన ఎస్ఎస్సీ సీజీఎల్ లో ఆల్ ఇండియా 46వ ర్యాంక్ సాధించాడు. మందస మండలం మారుమూల గ్రామమైన పితాతొళికి చెందిన బాడ సందీప్ కస్టమ్స్ ఇనస్పెక్టర్ ఉద్యోగాన్ని సాధించాడు. అక్షరాస్యత లేని కుటుంబం నుంచి వచ్చి స్థానిక ప్రభుత్వ స్కూల్లో, ప్రభుత్వ కాలేజీల్లో చదువుకొని ఇంత పెద్ద ఉద్యోగం సాధించడం అనేది వాళ్ళ కుటుంబానికి, ఊరికి ఎంతో గర్వకారణం. తండ్రిదండ్రులు బాడ జనార్దన, తల్లి పేరు సరస్వతి నిరుపేద వ్యవసాయదారులు. కాయకష్టం చేస్తూ జీవనాధారం గడుపుతుంటారు. సందీప్ సాధించిన విజయాన్ని స్థానికులు అభినందించారు.

# సహజ రంగుల హెూలీ.. సంబరాల ఆనందకేళి!

**పలాస, మార్చి 13(వార్త):** పలాస మండలంలోని, బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు హెూలీ సంబరాలులో భాగంగా పాఠశాలలోని జాతీయ హరిత దళ క్లబ్, జూనియర్ రెడ్ క్రాస్ క్లబ్ లు ఆధ్వర్యంలో సహజ రంగుల ఆవశ్యకత, కృత్రిమ రంగులు వాడకం వలన కలిగే నష్టాలు వివరించారు. ఈ సందర్భంగా ఇదే అంశం పై నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ.. పండుగ ఉత్సాహాన్నీ ఇవ్వాలి సంతోషాన్ని మిగల్చాలి తప్ప కృత్రిమ రసాయన రంగులతో కంటి సమస్యలు, చర్మ, శ్వాసకోశ ఇబ్బందులు తలెత్తుతాయి కనుక జాగ్రత్తలు పాటించి కాస్త ఓపిక పట్టి ఇంట్లోనే సహజ సిద్ధంగా ఔషదగుణాలున్న రంగుల తయారుచేసుకొని హెూలీ పండుగను ఆస్వాదించుదాం అని తెలిపారు.




ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్వీ. రమణారావు, ఎన్జీసీ క్లస్టర్ సమన్వయకర్త కొయ్యల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరగగా, ఉపాధ్యాయ సిబ్బంది ఈశ్వర రావు, మధుబాబు, పద్మలోచనం, జనార్ధన రావు, పద్మ, శివప్రసాద్, యామిని, కిషోర్, రజని కుమారి, జ్యోతమ్మ, అరుణకుమారి, క్రిష్ణవేణి, చిన్నారావు, లక్ష్మి భాయి, విష్ణాచారి, రవితేజ, కోటేశ్వరరావు, తులసీరాణి పాల్గొన్నారు.

# కాలేయ సమస్యపై నిర్లక్ష్యం వద్దు

**- జేసీఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్షులు అనిల్**

**శ్రీకాకుళం, మార్చి 13(వార్త):** స్థానిక డే అండ్ నైట్ కూడలి వద్దగల ఆర్.ప్రశాంత్ గ్యాస్ట్రోఎంటరాలజీ ప్రాంగణంలో గురువారం జేసీఐ శ్రీకాకుళం మెయిన్ ఆధ్వర్యంలో కాలేయ సమస్యతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైబ్రో స్కానింగ్ నిర్వహించారు. ప్రముఖ వైద్యులు ఆర్.ప్రశాంత్ గ్యాస్ట్రోఎంటరాలజీ సహకారంతో కాలేయం సమస్యతో బాధపడుతున్న వారికి ఉచిత పరీక్షలు నిర్వహించామని, కాలేయ సమస్యపై నిర్లక్ష్యం తగదని జేసీఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్షులు కూన అనిల్ కుమార్ అన్నారు. అనంతరం వైద్యులు ఆర్. ప్రశాంత్ మాట్లాడుతూ హెపటైటిస్ లక్షణాలు కనిపించేటప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స చేయించుకోవాలని, ఐదు రకాల వైరస్ల వ్యాప్తి వల్ల కాలేయానికి ఇన్ఫెక్షన్ సోకుతుందని, లివర్ కేన్సర్ రావడానికి అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం మెయిన్ అధ్యక్షులు కూన అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈ వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత పాటించి కలుషిత నీరు, కలుషిత ఆహానికి దూరంగా ఉండాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. హెపటైటిస్ లక్షణాలు కనిపించే టప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స చేయించుకోవాలని, ఈ రోజు ఈ కార్యక్రమానికి కారకులైన కమ్యూనిటీ డెవలప్మెంట్ జోన్ డైరెక్టర్ జెఎఫ్జి బి. దిలీప్ కుమార్ కు, ప్రముఖ వైద్యులు ఆర్. ప్రశాంత్ లకు ప్రత్యేక ధన్యవాదాలని జెసీఐ వ్యవస్థాపకులు డా.జామి బీమాశంకర్ అన్నారు.

కార్యక్రమాలో జోన్ కోఆర్డినేటర్ బి.వరలక్ష్మి, సెక్రటరీ టి.ఉషారాణి, ట్రెజరర్ బోడిగి మధు, జేసీ సభ్యులు మండవల్లి రవి, లావణ్య క్లినిక్ స్పెషలిస్ట్ బెజ్జం వినయ్, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం
శుక్రవారం 14 మార్చి 2025



## ఉపాధ్యాయుడిపై డీఈవో విచారణ

**శ్రీకాకుళం, మార్చి 13 (వార్త):** టెక్కలి మండలం పెద్దసాన గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని వచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా విద్యా శాఖాధికారి ఎస్.తిరుమల చైతన్య ఎంఈవో డి.తులసీరావుతో కలిసి గురువారం విచారణ చేపట్టారు. గ్రామస్థులు, విద్యార్థులతో మాట్లాడి వివరాలు సేకరిం చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉపాధ్యాయుడిపై వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామన్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని, వాటిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని డీఈవో తెలిపారు.

## మహిళల భద్రతకు.. శక్తి యాప్..

# రక్షణ కవచం

*** ప్రతీ ఒక్క మహిళ ఫోన్లో నిక్షిప్తం చేసుకోండి**
*** ఆపద సమయంలో పోలీసుల వారి తక్షణ సాయం * ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి**

**శ్రీకాకుళం క్రైం, మార్చి 13(వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలు, బాలికలు భద్రతకు శక్తి యాప్‌ను ప్రవేశపెట్టింది.. ఈ యాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, అత్యాచారాలు, ఇతర హింసాత్మక సంఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.. జిల్లాలోని ప్రతి మహిళా మీ ఫోన్లో ఈ యాప్‌ను నిక్షిప్తం చేసుకోవాలి.. ఆపద సమయంలో పోలీసుల తక్షణ సాయం, సహకారం పొందాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి గురువారం తెలిపారు. ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్‌కు డయల్ 112 నెంబరుకు చేరుతుందన్నారు. వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకొని వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. అలాగే హెూలీ పండుగను జిల్లావాసులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. ప్రజలు ఎటువంటి గొడవలు అల్లర్లు సమస్యలు జోలికి వెళ్లకుండా ఈ వేడుకలు చేసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తించరాదని, ఆకతాయి చర్యలకు పాల్పడరాదన్నారు. కలుషితమైన, ప్రమాదకరమైన రంగులు వినియోగించవద్దని పర్యావరణ హితమైన రంగులు మాత్రమే వాడాలని సూచించారు. ద్విచక్ర వాహన దారులు సైలెన్సర్ లను తొలగిస్తూ అతివేగం, అధిక శబ్దంతో వాహనాలు నడిపిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రులు పిల్లలు ప్రవర్తనపై జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదులు స్వీకరణ, పరిష్కార కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం లేదన్నారు. కాశీబుగ్గ పరిసర ప్రాంత ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు.




### ఇచ్ఛాపురం పీఎస్ తనిఖీ

ఇచ్ఛాపురం సర్కిల్ కార్యాలయం, రూరల్ పోలీసు స్టేషన్‌ను ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి శుక్రవారం సందర్శించారు. పోలీసు స్టేషన్, పరిసరాలను పరిశీలించారు. గ్రేవ్ కేసుల దర్యాప్తుపై ఆరా తీవారు. సరిహద్దు ప్రాంతాల్లో జరిగే పేకాట వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతరం దాడులు నిర్వహించి పూర్తిస్థాయిలో అరికట్టాలని ఎస్పీ సూచించారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహన తనిఖీ నిర్వహించి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణాని అరికట్టే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఒడిస్సా సరిహద్దు పోలీస్, ఇతర అధికారుల సమన్వయంతో అక్రమ రవాణాను ఇతర నేరాలను పూర్తిస్థాయిలో అరికట్టాలన్నారు. గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ముందస్తు సమాచారం సేకరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా హెల్ప్ డెస్క్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను సత్వరమే విచారణ జరిపి న్యాయం చేయాలని ఆదేశించారు. నేరాలు నియంత్రణకు పటిష్టంగా పని చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ వార్షిక తనిఖీల్లో జిల్లా ఎస్పీ వెంట కాశీబుగ్గ డీఎస్పీ వి.వెంకట అప్పారావు, సీఐ ఎం.చిన్నం నాయుడు, ఎస్సై శ్రీనివాస్ ఉన్నారు.

## రంగుల హోలీ.. ఆనందాల కేళి

**శ్రీకాకుళం, మార్చి 13 (వార్త):** పాల్గుణ మాసం పౌర్ణమి..లేలేత చిగుళ్లు, విరబూసిన పూరెమ్మలు, చెట్ల వసంత రాగం ఆలపిస్తున్న తరు ణంలో వయోభేదాలకతీతంగా ఆనందోత్సాహాలతో జరుపుకొనే పండుగ హోలీ. పురాణ ప్రాశస్త్యం కలిగి న ఈ పండుగను ముఖ్యంగా ఉత్తర భారతీయులు ఎంతో అట్టహాసంగా జరుపుకొంటారు. ఇప్పుడు అ న్ని ప్రాంతాల్లోనూ ఈ పండుగను ఆనందోత్సాహాల తో జరుపుకొంటున్నారు. పిల్లా, పెద్దా తేడా లేకుం డా రంగులు పులుముకుంటూ ఆనంద సాగరంలో మునిగి తేలుతారు. ఈ వసంతోత్సవాన్ని శుక్రవారం జరుపుకోనున్నారు.

ఒకప్పుడు సహజమైన రంగులనే వేడుకల్లో వాడేవారు. పండుగకు ఒకరోజు ముందు అడవికి వెళ్లి మోదుగుపూలు సేకరించేవారు. వాటిని ఉడికించగా వచ్చే ఎర్రని ద్రావణంలో పసుపు, కుంకుమ కలిపి ఒకరిపై ఒకరు చల్లుకుంటూ సంబరాలు జరుపుకొ నేవారు. కాలక్రమంలో ఆ రంగులు పోయి వార్నిష్, సింథటిక్ రంగులను చల్లుకుంటున్నారు. అవి ప్రమా దకరమని తెలిసినా వీటినే ఎక్కువగా వినియోగిస్తు న్నారు. అయితే హోలీ ఆడటంలో కూడా జాగ్రత్తలు తీసుకోకతప్పదని చర్మవ్యాధుల నిపుణులు సూచిస్తు న్నారు. రసాయన రంగులను కాకుండా సహజ సిద్ద రంగులతో హోలీ జరుపుకోవడం ద్వారా చర్మానికి హాని జరగకుండా చూసుకోవాలని చెబుతున్నారు.



### ఈ సూచనలు పాటిస్తే మేలు...


- రసాయన రంగులైన లెడ్ ఆక్సైడ్, అల్యూమి నియం, బ్రోమైడ్, మెర్క్యూరీ సల్ఫేట్ వంటివి వాడ రాదు. అవి కళ్లల్లో పడితే చూపు కోల్పోయే ప్రమా దం ఉంది.
- గులాల్ వంటి రంగులతో ఆస్తమా, చర్మ సంబంధిత వ్యాధులు సంక్రమిస్తాయి.
- రసాయనాలు కలిసిన రంగులతో హోలీ ఆడితే వాటిని శరీరంపై ఎక్కువ సమయం ఉండనీయరాదు. వెంటనే చల్లని నీటితో శరీరాన్ని శుభ్రం చేసుకోవాలి.
- ఎరుపు, పింక్ రంగులనే హోలీ కోసం వినియోగించాలి. ఇవి తక్కువ గాఢత కలిగి ఉండటంతో శరీరంపై నుంచి సులభంగా తొలగిపోతాయి. గ్రీన్, ఎల్లో, ఆరెంజ్ రంగులు ఎక్కువ రసాయనాలను కలిగి ఉన్న కారణంగా సులభంగా శరీరంపైనుంచి తొలగిపోవు. హోలీ ఆడేందుకు ముందు శరీరానికి మాయిశ్చరైజర్, తలకు నూనె రాసుకోవాలి. దీంతో రంగులు శరీరంలోకి ఇంకవు. రంగులను శుభ్రం చేయడం కూడా సులభమవుతుంది.
- ముఖంపై పడిన రంగులను శుభ్రం చేసుకునేందుకు సబ్బు కన్నా క్లెన్సింగ్ మిల్క్ ఉత్తమమైనది.
- రంగుల్లో వివిధ ఆయిల్స్ కలుపుతారు. ఈ కారణంగా రంగులను శుభ్రం చేసేందుకు ఎక్కువ నీరు అవసరమవుతుంది. అందుకే రంగుల్లో ఎటువంటి ఆయిల్స్, నీటిని కలపకుండా హోలీ ఆడితే నీటి వృథాను అరికట్టవచ్చు.

### రిమ్స్ భవనం నుంచి

## దూకే యత్నం

***వ్యక్తి ప్రాణాలు కాపాడిన పోలీసులు *అభినందించిన ఎస్పీ**

**శ్రీకాకుళం టౌన్, మార్చి 13 (వార్త):** రెస్క్యూ ఆపరేషన్‌తో ఓ వ్యక్తి ప్రాణాలను శ్రీకాకుళం పట్టణ పోలీసులు కాపాడారు. సరుబుజ్జిలి మండలం నక్కలపేటకి చెందిన సనపల వరహా నరసింహం రిమ్స్ హాస్పిటల్ వైద్యం పొందుతు గురువారం సాయంత్రం హాస్పిటల్‌పై భాగానికి ఎక్కి దూకేందుకు ప్రయత్నం చేశాడు. ఈ విషయం తెలుసుకున్న అవుట్ పోస్ట్‌హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు టూ టౌన్ సీఐ ఈశ్వరరావుకు సమాచారం ఇచ్చారు. దీంతో రెండవ పట్టణ సిఐ ఈశ్వర రావు, శ్రీకాకుళం రూరల్ సీఐ పైడిపు నాయడు తన సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక సిబ్బందితో కలిసి ఆ రోగిని కాపాడారు. సకాలంలో స్పందించి రోగిని కాపాడిన పోలీసులను ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అభినందనలు తెలిపారు.





జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## పలాస ప్రభుత్వం డిగ్రీ కాలేజ్‌కు ఏ గ్రేడ్ గుర్తింపు



**పలాస, మార్చి 13(వార్త):** పలాస ప్రభుత్వం డిగ్రీ కళాశాలకు గ్రేడ్ ఏ గుర్తింపు దక్కింది. విద్యాశాఖ డైరెక్టర్ ఆఫ్ కొలిజీట్ ఎడ్యుకేషన్ మంగళగిరి ,ఆంధ్ర ప్రదేశ్, ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి గారి ఆధ్వర్యంలో 2023 -24 మరియు 2024 -25 సంవత్సరానికి సంబంధించి కళాశాల నిర్వహణ, పనితీరు గురించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల బారువ, తోగరాం నుండి బి.రాంబాబు, డాక్టర్ డి పైడితల్లి ఆధ్వర్యంలో కళాశాల అకాడమీ రికార్డులను తనిఖీ చేసి విద్యార్థులతో నేరుగా సంప్రదించి కళాశాల పనితీరును నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఏ గ్రేడ్ ను గవర్నమెంట్ డిగ్రీ కళాశాల పలాసకు ఇచ్చారు. కార్యక్రమంలో పలాస కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎల్ గణపతి రావు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ పి వెంకట రమణ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

**శ్రీకాకుళం, మార్చి 13(వార్త):** కిడ్నీ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా జిజిహెచ్ వద్ద జెండా ఊపి ర్యాలీని ఆయన ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే జిల్లాలో డయాలసిస్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మరో 5 డయాలసిస్ యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేయనున్నట్లు వివరించారు. పలాస లో కిడ్నీ పరిశోధనా కేంద్రం ఉన్నట్లు చెప్పారు. కిడ్నీ వ్యాధిని త్వరగా గుర్తించేందుకు హార్వర్డ్, నార్త్ కెరోలీనా, కొలంబియా సెంటర్ ఫర్ సెల్యులర్ మాలిక్యులర్ బయాలజి, ఐఏఎస్సీ బెంగుళూరు యూనివర్సిటీలతో వారందరితో కలిపి పరిశోధనలు చేసే ఆలోచనతో ఉన్నట్లు వివరించారు. మన జీవన విధానంలో మార్పురావాలన్నారు. జిజిహెచ్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మార్చి రెండవ వారంలో జీవన విధానాన్ని మార్చుకోవాల్సిన అవ




సరం ఉందన్నారు. డిసిహెచ్ డాక్టర్ కళ్యాణ్ బాబు, జిజిహెచ్ సూపరింటెండెంట్ షకీలా లు మాట్లాడుతూ ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 106 వరకు డయాలసిస్ యూనిట్లను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు వివరించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 12 రకాల మందులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం 580 మందికి పెన్షన్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలమురళీకృష్ణ, జిజిహెచ్ సూపరింటెండెంట్ షకీలా, జిజిహెచ్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ శరత్ జ్యోత్స్న, అన్ని విభాగాల వైద్యులు, మెడికల్ కళాశాల అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




**పలాస, మార్చి 13(వార్త):** పలాస -కాశీబుగ్గ మున్సిపాలిటీ గల కిడ్నీ ఆసుపత్రిలో ప్రపంచ కిడ్నీ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా కిడ్నీ రీసెర్చ్ ఆసుపత్రి వైద్యులు ర్యాలీ నిర్వహించారు. సూపరింటెండెంట్ డా. అల్లు పద్మజ ఆధ్వర్యంలో కిడ్నీ వ్యాధి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిడ్నీ వ్యాదిగ్రస్తులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. శారీరక వ్యాయామం , పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా కిడ్నీ వ్యాధిని దూరం చేయవచ్చునని తెలిపారు. పలువురు డాక్టర్లు కిడ్నీ రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీహరిబాబు, రాకేష్, పి. రామనరేష్, సుదర్శన్, కావ్య, జార్జ్ కామెట్ తదితరులు పాల్గొన్నారు.

**మందస, మార్చి 13(వార్త):** మందస మండలంలోని హరిపురంలోగల గీతం హై స్కూల్ ప్రపంచ కిడ్నీ దినోత్సవం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో హెచ్ ఎం హెచ్.తులసిదాస్ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధులు నివారణ చర్యలపై అవగహన కలిగి ఉండాలని, విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లతో మెలిగితే ఎటువంటి వ్యాధులు దేహనికి దరి చేరవన్నారు. డాక్టర్ బ్రహ్మ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజు తప్పని సరిగా వ్యాయామం చేయాలని, రోజుకు 3-4 లీటర్ల మంచి నీరు తాగాలని, మంచి ఆహారపు జాబితాను కూడా వివరించారు. అపోలో డయాలసిస్ సెంటర్ మేనేజర్ అనిల్ స్వరూప్ మాట్లాడుతూ డయాలసిస్ ప్రాధాన్యత, ప్రక్రియను తెలిపారు. దీనికి అవసరమైన పరికరాలపై అపోహ డయాలసిస్ కేంద్రంలో సుమారు 100మంది విద్యార్థుల అవగహన కల్పించారు. డయాలసిస్ పై విద్యార్థులకు ఉన్న సందేహాలను నివృత్తి పరిచారు. కార్యక్రమంలో గీతం హై



స్కూల్ టీచర్లు శ్రీదేవి, రేణుక చౌదరి, ఎం.హరికృష్ణ, డయాలసిస్ స్టాప్ రేఖ, హిమకళ్యాణి, దివ్య ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల రికార్డులు పారదర్శకంగా ఉండాలి

**మందస, మార్చి 13(వార్త):** మహిళా స్వయం శక్తి సంఘాలు రికార్డులను సక్రమముగా నిర్వహిస్తూ, పారదర్శకంగా ఉండాలని వెలుగు ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. మందస మండలంలోని బేతాళపురం పంచాయతీలో గల సిగలపుట్టుక గ్రామంలో గల స్వయం శక్తి సంఘాల పనితీరును పుస్తక నిర్వహణను పరిశీలిస్తూ మాట్లాడారు. అన్ని సంఘాలు కూడా పంచ సూత్రాలను పాటిస్తూ ప్రతి నెల మీటింగు జరిగిన తీర్మానాలను ఆమోదిస్తూ సభ్యులందరూ సంతకాలు చేయాలని తెలిపారు. ప్రతి సంఘం ప్రాథమికంగా తమ పొదుపు ఖాతా నుంచి సభ్యుల అవసరం మేరకు పొదుపు నుంచి అప్పులు ఇస్తూ సభ్యురాలు ఖాతాలోనూ, సంగ్రహ పట్టికలోనూ ఖచ్చితంగా నమోదు చేయించాలని సూచించారు. గ్రామ సంఘం పరిధిలో ప్రతినెల అన్ని సంఘాలకు మీటింగ్ ల నిర్వహణ పుస్తక నిర్వహణ తప్పనిసరిగా జరిగేటట్లు వి.వో.ఏ.లు స్వయంగా పర్యవేక్షిస్తూ, మొబైల్ బుక్ కీపింగ్ లో నమోదు చేయాలని తెలిపారు. పంచ సూత్రాలు పాటించిన సంఘాలకు మాత్రమే ప్రభుత్వ



రాయితీలు పథకాలు వర్తిస్తాయని మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వివోఏ శివలక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యకు పదో తరగతే పునాది

**- పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించండి**

**- ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు**

**- విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ**

**శ్రీకాకుళం, మార్చి 13(వార్త):** విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలంటే, ఉన్నత విద్యను అభ్యసించాలంటే పదోతరగతే పునాది అని ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత, ప్రముఖ వ్యాపార వేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని పీఎన్‌కాలనీలో ఉన్న న్యూసెంట్రల్ స్కూల్‌లో సుమారు 100 మంది విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్, షార్ప్ నర్స్, ఎరైజర్స్, స్కేల్స్, హాల్‌టికెట్ పౌచ్‌లు పిల్లలకు గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ పదోతరగతి పరీక్షలకు ఈ నెల 15న హాజరయ్యే విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి మంచిగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు



సాధించాలని ఆకాంక్షించారు. ఇక్కడ ఉత్తమ మార్కులతో ప్రతిభ చాటితే ఉన్నత చదువులకు బాటలు వేసుకోవచ్చునని సూచించారు. మంచి మార్కులతో ఉత్తమ లక్ష్యాలను సాధించి మీమీ తల్లిదండ్రులకు, పాఠశాలలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ప్రతీ ఏటా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేయడం ఆనవాయితీగా వస్తోందని, అదే మాదిరిగా ఈ ఏడాది కూడా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందజేస్తామని వివరించారు. సూర శ్రీనివాసరావు చేస్తున్న సేవ పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో న్యూసెంట్రల్ స్కూల్ ప్రిన్సిపాల్, రిటైర్డ్ డీఈవో బలివాడ మల్లేశ్వరరావు, డైరక్టర్లు పి శ్రీకాంత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎంపీ కలిశెట్టికి అండమాన్‌లో ఘన సన్మానం

**పలాస, మార్చి 13(వార్త):** విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడును అండమాన్‌లో ఘనంగా గురువారం సన్మానించారు. అండమాన్ పర్యటనకు విచ్చేసిన ఆయనకు ఘన స్వాగతం పలికి దుశ్శలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అండమాన్ స్టేట్ తెలుగు దేశం పార్టీ ఇంచార్జి ఎం.మాధవనాయుడు, అధ్యక్షులు నక్క మాణిక్యరావు యాదవ్ సత్య , పోర్ట్ బ్లయిర్ మున్సిపాలిటీ 1 మరియు 14 వార్డ్ ల కౌన్సిలర్లు సాహెల్ హమీద్, పద్మారావు, బొడ్డు కాంతారావు, లోకల్ నాయకులు పోతనపల్లి కూర్మారావు, బొడ్డు దశరదరావు, పోతనపల్లి దుష్యంత్, కిక్కర ఢిల్లీ రావు పాల్గొన్నారు.

## ఆస్తిపన్ను వసూలు వేగవంతం చేయాలి



**ఇచ్ఛాపురం, మార్చి 13(వార్త):** మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను బకాయి వసూలు వేగవంతం చేయాలని కమిషనర్ యన్ రమేష్ కోరారు.కలెక్షన్ సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం యొక్క ఇంటి పన్ను, నీటి పన్ను, కాలి జాగా పన్ను, మొదలు గున పనులు మార్చి నెలాఖరి లోగా వసులు పూర్తి చేయవలసినది గా కలెక్షన్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కార్యాలయ సిబ్బంది మరియు వార్డు సెక్రటరిలు కి ఆదేశాలు జారీచేశారు.రూ 3.52 కోట్ల రూపాయలు వసూలు లక్ష్యం కాగా,ఇప్పటి వరకు కేవలం 1.90 కోట్ల రూపాయలు వసూలు అయ్యిందని అన్నారు. ఇంకా రూ.1.62 కోట్లు బకాయిలు ఉన్నాయని అన్నారు.

## పన్నులు సకాలంలో చెల్లించాలి

**శ్రీకాకుళం, మార్చి 13(వార్త):** ఇంటి పన్నులు.. కొళాయి పన్నులు సకాలంలో చెల్లించి నగర పాలక సంస్థ అభివృద్ధికి బాటలు వేయాలని శ్రీకాకుళం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ వై. శివకుమార్ విజ్ఞప్తి చేశారు.. బుదవారం శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో మీడియాతో మాట్లాడుతూ.. శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు రెండు లక్షల గృహాలు.. దుఖాన సముదాయాలు ఉన్నాయని వీటి నుండి 39.42 కోట్ల రూపాయలు వసూళ్లు చేయవలసి ఉండగా ఇంతవరకు 18 కోట్ల రూపాయలు వసూళ్ళు చేశామని చెప్పారు. ప్రజలు బాధ్యతగా భావించి పన్నులు సకాలంలో చెల్లించి నగరాభివద్ధికి సహాకరించాలని కోరారు.. ఇంటి పన్నుల వసూళ్లు కొరకు నగరంలో మూడు ప్రాంతాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేశామన్నారు. బైట్..1. వై. శివకుమార్.. సహాయ కమీషనర్



## ఘనంగా శ్రీ సత్యసాయి కిడ్స్ కాన్వొకేషన్

**పలాస, మార్చి 13(వార్త):** శ్రీ సత్యసాయి విద్యావిహార్ రామకృష్ణపురము లో కిడ్స్ కాన్వికేషన్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించారు. ఎల్ కేజీ, యు కేజి విద్య పూర్తి చేసుకుని 1వ తరగతికు వెళ్తున్న 54 మంది విద్యార్థులుకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. తిరుమల చైతన్య చేతుల మీదుగా సర్టిఫికెట్ లు అందించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా ఉప విద్యాశాకాధికారి విలయన్స్ పలాస మండల విద్యాశాఖధికారి శ్రీనివాసరావు, ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి, ఉప అధ్యక్షులు తాళాసు శ్రీనివాసరావు, సెక్రటరీ మల్లా శరత్ బాబు, శ్రీ సత్యసాయి సేవాసమితి పలాస కన్వీనర్ ఇప్పిలి తిరుమల, చంద్రమౌలి, కోమనాపల్లి రమణ గారు, లింగరాజు మాస్టర్, ఉపాధ్యాయులు సూర్యతేజ, అనుదీప్, మురళి, కల్యాణి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546